

తిరుపతి విమానాశ్రయంలో టీడీపీ శ్రేణులకు చంద్రబాబు అభివాదం- తిరుమలలో టీడీపీ కార్యకర్తలను పలకరిస్తున్న లోకేశ్- గాయత్రి నిలయం అతిథి గృహానికి వెళుతున్న నారా బ్రాహ్మణి, నారా భువనేశ్వరి







తిరుమలను భ్రష్టు పట్టించారు బాబూ!

ఎన్టీఆర్‌లా ప్రక్షాళన చేయండి

చంద్రబాబు మళ్లీ సీఎం కావడంతో తిరుమల భక్తులంతా ఊపిరి పీల్చుకున్నారు. జగన్ పాలనలో పవిత్రమైన క్షేత్రాన్ని రాజకీయ నేతల వ్యాపార కేంద్రంగా మార్చేసిన తీరును తలచుకుంటున్నారు. సాధారణ భక్తులకు దర్శనం దుర్లభం అయిపోగా నాయకులు మాత్రం గుంపులతో వచ్చిపోయే తీరు క్యూలో పదుల గంటలు వేచివుండే భక్తుల కడుపు మండించేది. భక్తులకు ఎంతో ప్రీతిపాత్రమైన లడ్డూనే నాసిరకంగా మార్చేసి, ధర పెంచేసిన వైనంపై ఈ ఐదేళ్లలో భక్తులు మండిపడుతూనే ఉన్నారు. కాటేజీల ధరలు పెంచి లాడ్జీల్లా మార్చేసి మధ్య తరగతిని అవస్థల పాలు చేశారు. తిరుమల కొండమీద జగన్ పాలనలో పీఆర్వోల పేరుతో దళారుల రాజ్యం విచ్చలవిడిగా కొనసాగింది. మంత్రులూ, బోర్డు సభ్యులే దర్శనాల వ్యాపారాలకు తెగబడ్డారనే విమర్శలు పెరిగాయి. వైసీపీ నేతలకు కమీషన్ల కోసం వేల కోట్ల నిధులను నిర్మాణాల పేరుతో కేటాయించేసి అధికారులు ప్రభుభక్తిని చాటుకున్నారు. ఇప్పుడు ఇవన్నీ చర్చగా మారాయి. ఎన్టీఆర్ లా తిరుమల ప్రక్షాళనకు చంద్రబాబు శ్రీకారం చుడతారనే ఆశ అందరిలో పెరిగింది. ఐదేళ్లలో తిరుమల కేంద్రంగా సాగిన అరాచకాలనూ.. అవినీతినీ.. అడ్డగోలు నియామకాలనూ నిశితంగా పరిశీలించి, సరిదిద్దుతారనే ఆకాంక్ష భక్తుల్లో ఉంది.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

వైసీపీ వారి దర్శనాల వ్యాపారం

టీడీపీ పాలనలో: ఎమ్మెల్యేల నుంచి రోజుకు ఒక సిఫారసు లేఖను మాత్రమే అనుమతించేవారు. అదీ ఆరుగురికి మాత్రమే దర్శనం కేటాయించేవారు. ఎమ్మెల్యేలు స్వయంగా దర్శనానికి వెళితే మాత్రం పది మందిని అనుమతించేవారు. మంత్రులైతే రోజుకు రెండు లేఖలు అనుమతించేవారు. బోర్డు సభ్యులకు రోజుకు 30టికెట్లు కోటా వుండేది. వారాంతపు రోజుల్లో 12 టికెట్లు ఇచ్చేవారు. చైర్మన్‌కు కనిష్ఠంగా వంద నుంచీ గరిష్ఠంగా 150 టికెట్లు కేటాయించేవారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప సుపథం టికెట్లు ఇచ్చేవారు కాదు.

వైసీపీ హయాంలో: ఎమ్మెల్యే లేఖలపై టికెట్లను రోజుకు ఆరు నుంచీ పదికి పెంచేశారు. స్వయంగా వెళితే 20 నుంచీ 30 టికెట్లు ఇచ్చారు. మంత్రులకు రెండు లేఖలనే అనుమతించినా టికెట్ల సంఖ్యపై పరిమితి లేదు.ఎన్ని అడిగినా ఇచ్చేవారు. మంత్రి స్వయంగా వెళితే 60 నుంచీ 70 టికెట్లు జారీ చేశారు. ఇక బోర్డు సభ్యులకు ఇచ్చే టికెట్లు 35కు పెంచారు. చైర్మన్ కార్యాలయం నుంచీ రోజుకు 500 నుంచీ వెయ్యి టికెట్లు ఇచ్చారు. బ్రేక్ దర్శన టికెట్లు అయితే పరిమితి అన్నదే లేకుండా పోయింది. ఎన్ని అడిగితే అన్ని ఇచ్చారు. గతంలో మొత్తం బ్రేక్ దర్శన టికెట్లు రోజుకు 2 వేల నుంచీ 3 వేల వరకూ ఇస్తుండగా వైసీపీ వచ్చాక 6 వేలకు పెంచారు.

పుట్ట గొడుగుల్లా హాకర్లు

వైసీపీ అధికారంలోకి వచ్చాక తిరుమలలో హాకర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చారు. ఎలాంటి లైసెన్సులు లేకపోయినప్పటికీ వైసీపీ నేతల అండదండలతో అనధికారికంగా తట్టలు పెరిగిపోయాయి. షాపింగ్ కాంప్లెక్స్, వరాహస్వామి కాంప్లెక్స్, వైకుంఠం, సప్తగిరి, అన్నదాన సత్రం, యాత్రికుల సముదాయం వంటి ప్రాంతాల్లో వందల కొద్దీ తట్టలు ఏర్పాటు చేసుకున్నారు. ఇందువల్ల అటు టీటీడీ అధికారులకూ, ఇటు వైసీపీ నేతలకూ కోట్లు ముడుతున్నాయనే ఆరోపణలున్నాయి.

క్యూ లైన్లలో అన్నపానీయాల కొరత

గతంలో క్యూలైన్లలో భక్తులకు ఎప్పటికప్పుడు తాగునీరు, మజ్జిగ, పాలు వంటి పానీయాలతో పాటు సాంబారు అన్నం, టిఫిన్లు అందించే వారు. ఇప్పుడవి సక్రమంగా అందడం లేదు. చిన్నపిల్లలు, వృద్ధులతో పాటు మధుమేహం వున్న వారితో వస్తున్న కుటుంబాలు క్యూలైన్లలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

అయినవాళ్లకు అన్‌లిమిటెడ్

వైసీపీలోనూ పలుకుబడి ఉన్న నేతలు, టీటీడీ ఈవోతో సన్నిహితంగా ఉండే ఎమ్మెల్యేలు, మంత్రులు, బోర్డు సభ్యులకు దర్శన టికెట్లపై కోటా అన్నదే లేదు. ఉదాహరణకు గత ప్రభుత్వంలో సీఎంకు సన్నిహితుడిగా పేరుపడ్డ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే నుంచి రోజుకు 16-17 లేఖలను అనుమతించేవారు. అదే సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర బలహీన వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు, బోర్డు సభ్యులకు సాధారణ కోటా మేరకు మాత్రమే లేఖలను అనుమతించి పరిమితంగా టికెట్లు కేటాయించేవారు.

దుకాణాలు తెరిచేశారు

కొందరు మంత్రులు, పాలకమండలి సభ్యులు దర్శనాల పేరిట కొండపై దుకాణాలే తెరిచేశారు. టికెట్లు భారీ ఎత్తున అమ్ముకునేవారని ఆరోపణలున్నాయి.ఓ మహిళా మంత్రి సహా నలుగురైదుగురు మంత్రులు తరచూ పార్టీలను వెంటబెట్టుకుని తిరుమలకు వచ్చేవారు. జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా దర్శనాలను వ్యాపారంగా మార్చుకున్నారన్న ఆరోపణలున్నాయి.

పీఆర్వోల పేరుతో దళారీలు

ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, బోర్డు సభ్యులు.. ఇలా ప్రతి ఒక్కరికీ కొండపై ప్రైవేటు పీఆర్వోలు వున్నారు. దాతలు నిర్మించిన అతిథి గృహాలు ప్రైవేటు పీఆర్వోలకు, దళారీలకు కేంద్రాలుగా మారాయి. రూ. కోట్లు వెచ్చించి అత్యంత విలాసవంతంగా నిర్మించిన అతిథి గృహాలలో ఒక ఫ్లోర్ మొత్తం దాతలకు, వారు సూచించిన వ్యక్తులకు కేటాయించేశారు. దాంతో వాటి నిర్వహణ ప్రైవేటు వ్యక్తులు చూస్తున్నారు. అలా ఒకో అతిథి గృహంలో 10 నుంచీ 20 మంది దాకా నిర్వహణ కోసం అనే వంకతో సిబ్బందిని నియమించారు. వారు దళారీలుగా మారి దర్శనాలు, గదుల కేటాయింపులో నిమగ్నమవుతున్నారు. ఇందువల్ల ఇవి పుణ్యక్షేత్ర వాతావరణాన్ని కోల్పోయి విలాస కేంద్రాలుగా మారాయన్న ఆరోపణలున్నాయి.

సలహాదారులు..అడ్డగోలు నియామకాలు

వైసీపీ హయాంలో ఆ పార్టీ నేతలకు కావాల్సిన వారిని అధికారులుగా, సలహాదారులుగా, ఉద్యోగులుగా అడ్డగోలుగా నియమించుకున్నారు. ఉద్యోగులను, అధికారులను కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించగా, సలహాదారులను మాత్రం భారీ జీతభత్యాలతో నేరుగా నియమించారు. గతంలో టీటీడీలో ఎన్నడూ సలహాదారుల విధానం లేదు. ఉదాహరణకు అకౌంట్స్ విభాగానికి నరసింహమూర్తిని, ఇంజనీరింగ్ విభాగానికి కొండలరావును, అదే విభాగానికి రిటైర్డు చీఫ్ ఇంజనీర్ రామచంద్రారెడ్డిని సలహాదారులుగా నియమించారు. బర్డ్ ఆస్పత్రికి డాక్టర్ గురవారెడ్డిని సలహాదారుగా నియమించారు. విజిలెన్స్ విభాగంలో ప్రభాకర్ సలహాదారుడయ్యారు. సైబర్ విభాగానికి సందీప్ అనే వ్యక్తిని సైబర్ ఎక్స్‌పర్ట్‌గా నియమించి తర్వాత ఏకంగా ఐటీ విభాగానికి జనరల్ మేనేజర్‌గా నియమించారు. తొలుత రెండేళ్ళ కాల పరిమితి విధించి అది పూర్తి కావడంతో మరో మూడేళ్ళు పొడిగించారు. కీలకమైన ఎస్టేట్ విభాగంలో కూడా రిటైరైన అధికారి మల్లిఖార్జునను కొనసాగిస్తున్నారు. ఎస్వీబీసీకి సంబంధించి గాయని మంగ్లీ, విజయ్‌కుమార్ వంటి వారిని సలహాదార్లుగా నియమించారు. విద్యా శాఖలోనూ, ధర్మ ప్రచార పరిషత్‌లోనూ పలువురిని అడ్డగోలుగా నియమించారు. సలహాదారులకు రూ. లక్షకు పైగా వేతనం, వాహనం, వారికి గదులు కేటాయించి టీటీడీ ఖజానాను గుల్ల చేశారన్న ఆరోపణలున్నాయి. ప్రజాసంబంధాల విభాగంలో కూడా సాక్షి పత్రికలో పనిచేసిన నాగేశ్వరరావు అలియాస్ నగేష్‌ను ఓఎస్డీ హోదాలో నియమించారు. ఇటీవలి ఎన్నికల్లో అతను వైసీపీ ప్రచారంలో పాల్గొన్నా చర్యలులేవు. ఏపీఆర్వోగా కొనసాగుతూనే ఉండడం విశేషం.

కమీషన్ల కోసం నిర్మాణాలకు నిధులు

టీటీడీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైసీపీ హయాంలో ఇంజనీరింగ్ పనులకు భారీ ఎత్తున నిధుల కేటాయింపు జరిగింది. 2019 వరకూ ఏటా బడ్జెట్‌లో ఇంజనీరింగ్ పనులకు రూ. 150 కోట్లకు మించి కేటాయింపులు వుండేవి కావు. అవి కూడా తప్పనిసరి అవసరాలకు మాత్రమే కేటాయించేవారు. వైసీపీ హయాంలో మొత్తం ఐదేళ్ళలో ఏకంగా రూ. 3 వేల కోట్లకు పైగా నిధులను ఇంజనీరింగ్ పనులకు కేటాయించడం సంచలనం రేపింది. పాలకమండలిలో కీలక వ్యక్తులు కమీషన్లకు ఆశపడినందునే ఇలా కేటాయింపులు జరిగాయన్న ఆరోపణలున్నాయి.చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి నాలుగేళ్ళ పదవీ కాలంలో రూ. వెయ్యి కోట్ల వరకూ కేటాయించగా భూమన కరుణాకర్‌రెడ్డి బోర్డు చైర్మన్‌గా పనిచేసిన ఏడాదిలోపే రూ.2 వేల కోట్ల కేటాయింపులు జరిగాయి. పర్సెంటేజీలు రాబట్టేందుకే అవసరం లేని నిర్మాణాలు కూడా ప్రతిపాదించారన్న ఆరోపణలున్నాయి. ఉదాహరణకు అంతకు మునుపే పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టి బాగుపరిచిన గోవిందరాజస్వామి సత్రాలను పూర్తిగా కూల్చివేసి కొత్తగా నిర్మించేందుకు ఏకంగా రూ. 600 కోట్లు కేటాయించారు. అలాగే నిక్షేపంగా వున్న స్విమ్స్ భవనాలను తొలగించి కొత్తగా నిర్మించేందుకు రూ.300 కోట్లు కేటాయించారు. తిరుపతి నగరంలో రోడ్ల నిర్మాణానికి సైతం పెద్దమొత్తంలో నిధులు కేటాయించడం వివాదం అయ్యింది.

అలిపిరి నుంచే బాదుడు మొదలు

తిరుమల కొండమీద వైసీపీ పాలనలో ధర పెంచనిదంటూ ఏదీ మిగల్లేదు. అలిపిరి టోల్‌గేట్ నుంచే ఈ బాదుడు మొదలుపెట్టారు. 15 రూపాయలున్న కారు టోల్ ఫీజును ఏకంగా రూ.50కి పెంచేశారు. మినీ లారీ, మినీ బస్సులకు రూ. 50 నుంచీ రూ. వందకు పెంచారు.

లాడ్జీలతో పోటీపడేలా కాటేజీల అద్దెలు

కొండపై గతంలో పాంచజన్యం, కౌస్తుభం సముదాయాల్లోని గదుల అద్దె రూ. 500 చొప్పున, నందకంలోని గదుల అద్దె రూ. 600 చొప్పున వుండగా వైసీపీ ప్రభుత్వం వచ్చాక రూ. వెయ్యి చేశారు. గతంలో 120 ఏసీ గదుల అద్దె రూ. వెయ్యి చొప్పున వుండగా రూ. 1500కు పెంచారు. అలాగే నారాయణగిరి 1, 2, 3 సముదాయాల్లో రూ. 150గా వున్న గదుల అద్దె ఒకేసారి రూ. 1700కు పెంచేశారు.4వ సముదాయంలో రూ. 750గా వున్న గదుల అద్దెను కూడా రూ. 1700కు పెంచారు. వాటిలోనే రూ. 200గా వున్న పెద్ద గదుల అద్దెను ఏకంగా రూ. 2200 చేశారు. స్పెషల్ టైప్ కాటేజీల అద్దెను సైతం రూ. 750 నుంచీ రూ. 2200కు, కొన్ని కార్నర్ సూట్లు రూ. 1500 నుంచీ రూ. 2800కు పెంచేశారు. ఇక వివిజీహెచ్ గదుల అద్దె రూ. 1500 నుంచీ రూ. 2200కు పెంచారు.పద్మావతీ అతిథి గృహాల ప్రాంతంలో రూ. వెయ్యి నుంచీ రూ. 3 వేల దాకా ఉండే గదుల అద్దెలు రూ. 6వేలకు చేరుకున్నాయి. సన్నిధానంలో గది అద్దె రూ. 6600 నుంచి రూ. 14 వేలకు పెంచేశారు.మరోవైపు తిరుపతిలోని శ్రీనివాస, పద్మావతీ కళ్యాణ మండపాల్లో అద్దె రూ. 6వేల నుంచీ 7వేల వరకూ వుండేది.ప్రస్తుతం శ్రీనివాస కళ్యాణ మండపాల్లో అద్దెలు రూ. 1.18 నుంచి రూ. 1.41 లక్షలు చేశారు.పద్మావతీ కళ్యాణ మండపాల్లో రూ.1.35లక్షలకు పెంచేశారు.

ప్రసాదాల ధరల పెంపు

వైసీపీ పాలనలో పవిత్రమైన తిరుపతి లడ్డూ కూడా భక్తులకు అందని స్థితికి చేర్చారు. లడ్డూ నాణ్యతపై భక్తులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.

టీడీపీ పాలనలో: బ్రేక్ దర్శన టికెట్‌పై రెండు లడ్డూలు, అలాగే ఏ ఆర్జిత సేవకు వెళ్ళినా రెండు లడ్డూలు, రూ. 300 టికెట్ భక్తులకు రెండు లడ్డూలు, నడక దారిభక్తులకు ఒక లడ్డూ చొప్పున ఉచితంగా అందేవి. సర్వదర్శన భక్తులకు రూ. 10 ధరతో రెండు లడ్డూలు, రూ. 25 ధరతో రెండు లడ్డూలు చొప్పున ఇచ్చేవారు.

వైసీపీ హయాంలో: లడ్డూలపై సబ్సిడీ రద్దు చేశారు.శ్రీవారిని దర్శించుకునే ప్రతి ఒక్కరికీ ఉచిత లడ్డూ ఇచ్చే విధానం ప్రారంభించినా, అదనపు లడ్డూ ధరను రూ. 25 నుంచీ రూ. 50కి పెంచారు. రూ. 300 టికెట్, రూ. 500 బ్రేక్ దర్శన టికెట్‌లతో సహా సుప్రభాతం, అర్చన, తోమాల, ఆర్జిత సేవల టికెట్లపై గతంలో ఇస్తుండిన రెండు లడ్డూల్లో ఒక లడ్డూ కోత విధించారు. కళ్యాణోత్సవం టికెట్‌పై గతంలో కండువాతో పాటు పెద్ద లడ్డూ, వడ ఇవ్వగా ఇపుడు పెద్ద లడ్డూ, వడ ఇవ్వకుండా ఆ రెంటింటి బదులు చిన్న లడ్డూ ఒకటి ఇస్తున్నారు. తిరుప్పావై సేవ టికెట్ ధరను రూ. వంద నుంచీ రూ. 500కు పెంచేశారు.

అన్నదానంలో నాణ్యత ఏదీ?

రుచికి, శుచికి పేరుపడిన శ్రీవారి అన్న ప్రసాదాల్లో నాణ్యత కరువైందన్న ఫిర్యాదులు కూడా గత ఐదేళ్ళుగానే వస్తున్నాయి.ఉడకని అన్నం, పలుచని సాంబారు వంటివి భక్తుల అసంతృప్తికి కారణం అవుతున్నాయి.

ఉద్యోగులకూ అసౌకర్యం

టీటీడీ ఉద్యోగులు ఇదివరకూ తమ కుటుంబాలతో వేకువ జామున వీఐపీ బ్రేక్ సమయంలో దర్శనం చేసుకుని తిరిగి తమ విధులకు యధా ప్రకారం హాజరయ్యే వారు. ఇపుడు బ్రేక్ సమయం మార్చడంతో దర్శనం తర్వాత కనీసం ఒక పూట విధులకు హాజరు కాలేని పరిస్థితులు ఏర్పడ్డాయి.


తిరుచానూరులోనూ ధరల దరువు

తిరుచానూరు అమ్మవారి ఆలయంలోనూ పలు సేవల ధరలు పెంచి సదుపాయాల్లో కోత విధించారు. సుప్రభాత సేవ, ఏకాంతసేవ టికెట్ ధరలను రూ. 25 నుంచీ రూ. 50 చేశారు. సహస్ర నామార్చన సేవ టికెట్ రూ. 25 నుంచీ రూ. వందకు పెంచారు. తిరుప్పావడ సేవ టికెట్ ధర రూ. 600 నుంచీ రూ. వెయ్యికి పెంచారు. అభిషేక సేవ టికెట్ రూ. 400 నుంచీ రూ. 500 చేశారు. అభిషేకానంతర దర్శన టికెట్ రూ. 20నుంచీ రూ. 250కు పెంచారు. కళ్యాణోత్సవ టికెట్‌పై ఇదివరకూ భక్తులకు అన్నప్రసాదం ఇస్తుండగా దాన్ని ఎత్తేశారు. పుష్పాంజలి సేవ టికెట్‌పై ప్రసాదాలతో పాటు ఇచ్చే క్యారీ బ్యాగ్‌కు కోత విధించారు. కుంకుమార్చన టికెట్ రూ. 200 నుంచీ రూ. 250కి పెంచారు. ఆ టికెట్‌పై ఇద్దరికి బదులు ఒకరినే అనుమతిస్తున్నారు. రెండు లడ్డూల బదులు ఒక లడ్డూనే ఇస్తున్నారు.

బ్రేక్ వేళల మార్పుతో ఇబ్బందులు

తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనం గతంలో వేకువజామున వుండేది. సుప్రభాతం, అర్చన, తోమాల సేవల సమయాల్లో కూడా సామాన్య భక్తులకు లఘు దర్శనముండేది. రాత్రి క్యూలైన్లలో వున్న భక్తులకు వేకువజామునే దర్శనం అయిపోయేది. నైవేద్యం తర్వాత వీఐపీ బ్రేక్ దర్శనాలు ముగించి తిరిగి 10 గంటల నుంచీ సర్వ దర్శనం మొదలయ్యేది. వైసీపీ ప్రభుత్వంలో వీఐపీ బ్రేక్ దర్శన సమయాన్ని ఉదయం 9గంటలకు మార్చడంతో మధ్యాహ్నం 2నుంచీ సర్వదర్శనం మొదలవుతోంది. వీఐపీలకు,సామాన్య భక్తులకు కూడా ఈ విధానం ఇబ్బంది కలిగిస్తోంది.దీనివల్ల వీఐపీలు రోజంతా గదులు ఖాళీ చేయడంలేదు.గదుల కొరత కూడా ఏర్పడుతోంది.






సభా వేదిక వద్ద కోలాహలం



వేదిక ముందు నందమూరి, నారా కుటుంబ సభ్యులతో హీరో రామ్‌చరణ్

చంద్రబాబు అనే నేను..

ప్రభంజనమై మేమూ..

ప్రజాతీర్పునకు పట్టాభిషేకమైంది. జనం ప్రభంజనమై పండుగలా కదిలింది. అభిమాన కోలాహలం నడుమ కేసరపల్లి జయకేతనమై ఎగరగా, గన్నవరం జనవరమై జేజేలు పలికింది. 'నారా చంద్రబాబు నాయుడు అను నేను..' అనే మాటతో అభిమాన సంబరాలు అంబరాన్నంటాయి. కేసరపల్లిలో బుధవారం ఉదయం జరిగిన టీడీపీ కూటమి ప్రమాణస్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సినీ ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి


చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండగా నందమూరి రామకృష్ణ భావోద్వేగం

కేసరపల్లిలో ఘనంగా టీడీపీ కూటమి మహా పట్టాభిషేకం



బాలకృష్ణ, భువనేశ్వరి అనురాగం, సభావేదిక వద్ద నాగలితో ఓ రైతు ప్రదర్శన


వేదికపై బాలకృష్ణ, రజనీకాంత్ దంపతులు, చిరంజీవి


జనసేన, టీడీపీ, బీజేపీ స్టిక్కరింగ్ స్కూటర్లపై వినూత్నంగా..

కుప్పం రెడ్డెమ్మ సాహితీ పురస్కారాల పంపిణీ


అవార్డు గ్రహీతలతో నిర్వాహకులు

చిత్తూరు కల్చరల్, జూన్ 12: సమాజ.హితానికి పురాణ, ఇతిహాసాలతో పాటు సామాజిక, సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానిక రచనలు చాలా అవసరమని కుప్పం రెడ్డెమ్మ సాహితీ అవార్డు సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టరు కె.రామలక్ష్మి అభిప్రాయపడ్డారు. 2023వ సంవంత్సరపు నవలలు, కథానికల పోటీల విజేతలకు బుధవారం చిత్తూరులోని రాజామహల్ హోటల్‌లో కుప్పం రెడ్డెమ్మ సాహితి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు తొలిగి, అందరిలో చైతన్యం కలిగించేలా రచనలు సాగించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షుడు కట్టమంచి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తన తల్లి కుప్పం రెడ్డెమ్మ పేరుతో 31 సంవత్సరాలుగా అవార్డులను పంపిణీ చేస్తూ డాక్టర్ రామలక్ష్మి రచయితలను ప్రోత్సహించడం హర్షణీయమన్నారు. ఇక, కాశిపురం ప్రభాకర్‌రెడ్డి రచించిన మేడం నవలను సి.ఎస్.చంద్రశేఖర్.. కె.ఎ.మునిశేఖర్ పిళ్ళై రచించిన పుత్రికా శత్రు నవలను ఎం.ఆర్.అరుణకుమారి.. రోహిణి పంజారి రచించిన నల్లసూరీడు కథానికల సంపుటిని డాక్టర్ రోజాప్రియ.. సుగుణారావు రచించిన సుగుణ కథాభిరామం కథానికలను డాక్టర్ వి.హరినాయుడు సమీక్షించారు. రచయిత, రచయిత్రులను నిర్వాహకులు రామలక్ష్మి, రోజాప్రియ, నిరంజన్‌రెడ్డి నగదు పురస్కారం, జ్ఞాపికలతో సత్కరించారు. ప్రత్యేక ప్రోత్సాహకంగా కాకినాడకు చెందిన యువ వైద్యుడు మురళీకృష్ణ, హరికథా కళాకారిణి ఎం.లక్ష్మిని సత్కరించారు. కుప్పం రెడ్డెమ్మ సాహితి పురస్కారగ్రహీతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.కార్యక్రమంలో ఎడ్ల బాలక్రిష్ణారెడ్డితో పటు పలువురు సాహితీ వేత్తలు, కళాకారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం

కుమారుడికి తీవ్ర గాయాలు



కారులోనే ఇరుక్కుపోయిన జ్యోతి గోయెల్ మృతదేహం - లారీని ఢీకొనడంతో నుజ్జునుజ్జయిన కారు


మృతిచెందిన అసీస్ గోయెల్

పాకాల, జూన్ 12: పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారి పాకాల మండలం గాదంకి ఎన్ఎఆర్ఎల్ సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్త దుర్మరణం చెందారు. ఏడేళ్ల కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. బెంగళూరు నుంచి తిరుపతికి వస్తున్న కెఎ51ఎంపి 7454 నెంబరు గల కారు ముందు వెళ్తున్న లారీని బలంగా ఢీకొంది. కారు ముందు భాగం నుజ్జునుజ్జయి లారీలో ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న బెంగుళూరులో ఉంటున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన జ్యోతి గోయెల్ (34), ఆయన భార్య అసిస్ గోయెల్ (30) అక్కడికక్కడికే మృతిచెందారు. వారి కుమారుడు సుశాల్ గోయెల్‌కు తీవ్రగాయాలయ్యాయి. బాలుడిని చికిత్సకోసం తిరుపతి రుయాస్పత్రికి తరలించారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం తరలించి, పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మిము గన్న నేల మురిసిన శుభవేళ
సాగాలి నీ శాసనం చంద్రన్నా...
నిత్యమై నిఖిలమై నిలిచే నీ ప్రజాసేవ స్ఫూర్తి
సూర్యచంద్రులున్నంత వరకు
మరువదు ఈ తెలుగుజాతి !!
తెలుగు నేల నలుచెరగుల అసమానమైన నీ ప్రస్థానం
ప్రతి పేదవాడి హృదయంలో
నిన్ను అచిరమై నిలిపే స్థానం !!
కష్టాలు కన్నీళ్ళు తుడవగా కనబరచిన దృఢమైన అండ
మీ కంటతడి సాక్షిగా మరువదు ఏ తెలుగు గుండె !
జాతి నీకు అందించెను వేవేల బాధ్యతల సింహాసనం
కొంగ్రొత్త ఆశలు నెరవేరగా సాగాలి నీ శైలి రుజుశాసనం !!
తెలుగుజాతి పునర్నిర్మాణంలో కొత్త పుంతలు తొక్కేలా
అచిరమైన పరిపాలన అందించాలని..
అందుకు సరిపడా శక్తియుక్తులు ధైర్యస్థైర్యాలను
తిరుమల వేంకటేశ్వరుడు
తనబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు
మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
అందించాలని ఆకాంక్షిస్తూ ...
డా॥ ఆర్. గురు ప్రసాద్
Former Executive Council Member,
S.V.University, Madanapalle


సభా వేదిక వద్ద కోలాహలం



వేదిక ముందు నందమూరి, నారా కుటుంబ సభ్యులతో హీరో రామ్‌చరణ్

చంద్రబాబు అనే నేను..

ప్రభంజనమై మేమూ..

కేసరపల్లిలో ఘనంగా టీడీపీ కూటమి మహా పట్టాభిషేకం

ప్రజాతీర్పునకు పట్టాభిషేకమైంది. జనం ప్రభంజనమై పండుగలా కదిలింది. అభిమాన కోలాహలం నడుమ కేసరపల్లి జయకేతనమై ఎగరగా, గన్నవరం జనవరమై జేజేలు పలికింది. 'నారా చంద్రబాబు నాయుడు అను నేను..' అనే మాటతో అభిమాన సంబరాలు అంబరాన్నంటాయి. కేసరపల్లిలో బుధవారం ఉదయం జరిగిన టీడీపీ కూటమి ప్రమాణస్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సినీ ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి

బస్సెక్కిన అభిమానం







చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండగా నందమూరి రామకృష్ణ భావోద్వేగం, బాలకృష్ణ, భువనేశ్వరి అనురాగం, సభావేదిక వద్ద నాగలితో ఓ రైతు ప్రదర్శన


వేదికపై బాలకృష్ణ, రజనీకాంత్ దంపతులు, చిరంజీవి


జనసేన, టీడీపీ, బీజేపీ స్టిక్కరింగ్ స్కూటర్లపై వినూత్నంగా..

రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం

కుమారుడికి తీవ్ర గాయాలు


రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన అసీస్ గోయెల్ - కారులోనే ఇరుక్కుపోయిన జ్యోతి గోయెల్ మృతదేహం - లారీ ఢీకొన్న కారు ప్రమాద దృశ్యం

పాకాల, జూన్ 12: పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారి పాకాల మండలం గాదంకి ఎస్‌ఎఆర్‌ఎల్ సమీపంలో బుధవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్త దుర్మరణం చెందారు. ఏడేళ్ల కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. బెంగళూరు నుంచి తిరుపతికి వస్తున్న కెఎ51ఎంపి 7454 నెంబరు గల కారు ముందు వెళ్తున్న లారీని బలంగా ఢీకొంది. కారు ముందు భాగం నుజ్జునుజ్జయి లారీలో ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న బెంగుళూరులో ఉంటున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన జ్యోతి గోయెల్ (34), ఆయన భార్య అసిస్ గోయెల్ (30) అక్కడికక్కడికే మృతిచెందారు. వారి కుమారుడు సుశాల్ గోయెల్‌కు తీవ్రగాయాలయ్యాయి. బాలుడిని చికిత్సకోసం తిరుపతి రుయాస్పత్రికి తరలించారు. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం తరలించి, పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మళ్లీ మండుతున్న ఎండలు

చిత్తూరు కలెక్టరేట్, జూన్ 12: నైరుతి రుతుపవనాలు స్తబ్దుగా మారడంతో చిత్తూరు జిల్లావ్యాప్తంగా నాలుగు రోజులుగా ఎండ తీవ్రత పెరిగింది. ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత శనివారం వరకు రుతుపవనాల విస్తరణతో జిల్లా అంతటా జూన్ నెల సాధారణ వర్షపాతం కంటే మించి వర్షాలు కురిశాయి. ఆదివారం నుంచి వర్షాలు లేకపోవడంతో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా తేమశాతం తగ్గి, అన్ని ప్రాంతాల్లో ఉక్కపోత పెరిగింది. ఉదయం నుంచే ఎండ తీవ్రత కనిపిస్తోంది. మధ్యాహ్నం వేళ ఎండ కారణంగా రోడ్లపై సంచరించడానికి జనం భయపడుతున్నారు. జిల్లాలో అత్యధికంగా 36 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవుతున్నా 40 డిగ్రీలలాగా అనిపిస్తోంది. రానున్న వారం రోజులు ఇదేవిధంగా ఉంటుందని వాతావరణశాఖ పేర్కొంది.

ఎర్రచందనం స్వాధీనం : ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు

తిరుపతి(మంగళం), జూన్ 12: ప్రకాశం జిల్లా కొమరోలు మండలం చింతపల్లి అటవీ ప్రాంతంలో 107 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ చెప్పారు.ఆయన కథనం మేరకు.. కడప సబ్ డివిజన్ ఆర్‌ఎస్‌ఐ నరేష్ టీం చింతపల్లి అటవీప్రాంతంలో తనిఖీలు చేస్తుండగా సోమవారం రాత్రి భైరవస్వామి తిప్ప వద్ద ఆటో, మోటారుసైకిల్ కనిపించాయి.పోలీసులను గమనించిన వారు పారిపోగా ఇద్దరిని మాత్రం పట్టుకోగలిగారు.తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌కు చెందిన రాజేంద్రకుమార్(41), ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం గడికోటకు చెందిన వాసం వెంకటసుబ్బయ్య(43)లుగా వారిని గుర్తించారు. వారి నుంచి 107 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీస్‌స్టేషన్కు తీసుకువచ్చి బుధవారం ఎస్‌ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేశారు.

మురిసిన ప్రజానీకం



సత్యవేడు, జూన్ 12: చంద్రబాబు ప్రమాణస్వీకారం ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రజలు చూసేందుకు వీలుగా అధికారులు అన్ని మండల కేంద్రాల్లో, సచివాలయ కేంద్రాల్లో టీవీలను ఏర్పాటు చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ టీవీలో పలు గ్రామాల ప్రజలు చూసి సంతోషం వ్యక్తం చేశారు. గన్నవరం, కేసరపల్లిలో జరిగిన సీఎం, మంత్రుల ప్రమాణ స్వీకార ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. మరోవైపు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా సంబరాలు జరుపుకొన్నారు.

నేటినుంచి మోగనున్న బడిగంట

878 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ● సరఫరా కాని పాఠ్య పుస్తకాలు, డిక్షనరీలు



తిరుపతి(విద్య), జూన్ 12: వేసవి సెలవుల విరామం తరువాత గురువారం పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. 3.50 లక్షల పైచిలుకు విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. జిల్లాలో 3031 పాఠశాలలు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలు 3013 కాగా ప్రైమరీ 2072, అప్పర్ ప్రైమరీ 329, ఉన్నత పాఠశాలలు 622 ఉన్నాయి. మిగిలిన 697 ప్రైవేటు పాఠశాలలు. వీటిలో ప్రాథమిక పాఠశాలలు 263, అప్పర్‌ప్రైమరీ పాఠశాలలు 135, హైస్కూల్స్ 299 ఉన్నాయి.

భర్తీ కాని ఉపాధ్యాయ ఖాళీలు

పాఠశాలల్లో వందల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 3013 పాఠశాలల్లో 8401 పోస్టులున్నాయి. ప్రస్తుతం 7523 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా 878 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతమున్న ఉపాధ్యాయుల్లో 241 మంది ప్రధానోపాధ్యాయులు. 72 మంది భాషా పండితులు, 176 మంది ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్లు, 3688 మంది స్కూల్ అసిస్టెంట్లు, 3346 మంది ఎస్‌జీటీలు ఉన్నారు.

పూర్తికాని పుస్తకాల సరఫరా

స్కూళ్లు తెరుస్తున్నా ఇప్పటికీ పాఠ్యపుస్తకాలు పూర్తి స్థాయిలో సరఫరా కాలేదు. గత ప్రభుత్వం చివరి సంవత్సరంలోకూడా పూర్తి స్థాయిలో పుస్తకాలను సిద్ధం చేయలేకపోయింది. దీంతో ఇప్పటికీ అరకొరగానే అందాయి. నోటు పుస్తకాలు, బెల్టులు, యూనిఫాం వంద శాతం సరఫరా చేశారు. 1 నుంచి 7వ తరగతి వరకు 7,64,245 పాఠ్య పుస్తకాల కోసం అధికారులు ఇండెంట్ పెట్టగా 3,92,644 చేరాయి. 48.62 శాతం పుస్తకాలు అందాల్సి ఉంది. 8,9 తరగతులకు 5,94,875 పుస్తకాలు అవసరం. కానీ కొద్ది మొత్తంలో కూడా గత ప్రభుత్వం సరఫరా చేయలేదు. 1,48,776 బ్యాగ్‌లు కావాల్సి ఉండగా 41,016 మాత్రమే సరఫరా అయ్యాయి. 72.43 శాతం బ్యాగ్‌లకు కొరత ఉంది. 1,49,245 బూట్లు, సాక్స్‌ల కోసం ఇండెంట్ పెట్టగా 44,799 మాత్రమే సరఫరా అయ్యాయి. 1వ తరగతి విద్యార్థులకోసం 12,275 పిక్టోరియల్ డిక్షనరీలు, 6వ తరగతి విద్యార్థులకు 17,252 ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు ఇప్పటి వరకు అస్సలు సరఫరా కాలేదు.

కోటి ఆశలతో ఉపాధ్యాయులు

గత ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక అసంబద్ధ మార్పుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న ఉపాధ్యాయులు కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు పెట్టుకున్నారు.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 117ను రద్దు చేయాలని, 3, 4, 5 తరగతులను ఉన్నతపాఠశాలల్లో విలీనాన్ని రద్దు చేసి ప్రాథమిక పాఠశాలల్లోనే కొనసాగించాలని వీరు కోరుతున్నారు. ప్రస్తుత యాప్‌లన్నింటినీ రద్దుచేసి బోధనేతర పనుల నుంచి విముక్తి కలిగించాలంటున్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువంటూ తొలగించిన ప్రధానోపాధ్యాయ, పీడీ పోస్టులను పునరుద్ధరించాలని, ఆర్థిక బకాయిలను విడతల వారీగానైనా విడుదల చేయాలని, మధ్యంతర భృతి ప్రకటించాలని కోరుకుంటున్నారు. జీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునర్ధరించాలని, మినిమమ్ టైమ్‌స్కేల్ రెగ్యులర్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, డీఈఓ పూల్‌లో ఉన్న భాషా పండితులు, పీఈటీలకు స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు కల్పించాలని ఆశిస్తున్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఖాళీ పోస్టులు భర్తీ అయితే నాణ్యమైన విద్యనందించేందుకు వీలవుతుందని వారు చెబుతున్నారు.

అసలేం జరిగింది?

ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచీ మంత్రివర్గంలో ఎవరికీ దక్కని స్థానం

ముఖ్యనేతలకు సైతం అంతుబట్టని సమీకరణలు

అందరి దృష్టీ ఖాళీగా వున్న ఒక బెర్త్‌పైనే

తిరుపతి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ళుగా ఎపుడెపుడా అని టీడీపీ శ్రేణులు ఎదురుచూసిన తరుణం రానేవచ్చింది. ఎన్నికల్లో టీడీపీ అద్భుత విజయం సాధించింది. రాష్ట్రంలో ప్రభుత్వమూ ఏర్పడింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేశారు. ఇవన్నీ శ్రేణులకు శుభ పరిణామాలే. అయితే మంత్రివర్గంలో జిల్లా నుంచీ ఎవరికీ చోటు దక్కకపోవడంతో తీవ్ర నిరుత్సాహానికి లోనయ్యారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచీ పలమనేరు ఎమ్మెల్యే నూతనకాల్వ అమరనాథరెడ్డి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిలకు తప్పనిసరిగా మంత్రి పదవులు లభిస్తాయని పార్టీ శ్రేణులతో పాటు రాజకీయ వర్గాలు, ప్రజానీకం కూడా అంచనా వేశాయి. ప్రాంతీయ, సామాజిక సమీకరణల రీత్యా ఇద్దరికీ సాధ్యపడకపోతే ఎవరో ఒకరికి తప్పక అవకాశం వస్తుందని బలంగా నమ్మారు. అయితే బుధవారం చంద్రబాబు ముఖ్యమంత్రిగా, 24 మంది మంత్రులుగా వెరసి 25మందితో రాష్ట్ర మంత్రివర్గం కొలువుదీరింది. 13 ఉమ్మడి జిల్లాల్లో ఒక్క చిత్తూరు జిల్లాకు మాత్రమే ప్రాతినిధ్యం కరువైంది. ఈ జిల్లా నుంచీ మాత్రమే మంత్రివర్గంలో ఎవరికీ స్థానం లేకపోవడానికి కారణాలేమిటన్న ప్రశ్న అందరినీ తొలిచేస్తోంది. ఉమ్మడి జిల్లా నుంచీ సీఎంగా చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తుండగా మళ్ళీ మంత్రులు ఎందుకన్న ఉద్దేశం కావచ్చునన్న వాదన వినిపిస్తోంది. అలాగే సామాజికవర్గాల సమతుల్యతలో భాగంగా వీరిద్దరి కంటే సీనియర్లు, ముఖ్యమైన ఎమ్మెల్యేలకు ఇతర జిల్లాల్లో అవకాశం ఇచ్చినందున వీరికి అవకాశం తప్పిపోయిందన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. ఇద్దరూ ఒకే సామాజికవర్గానికి చెందిన వారు కావడంతో ఇద్దరికీ ఇచ్చే పరిస్థితి లేదని, అలాగని ఎవరికి ఇచ్చినా మరొకరు మనస్తాపానికి గురయ్యే పరిస్థితుల్లో ఇద్దరికీ ఇవ్వలేదన్న వాదన కూడా వినిపిస్తోంది. అయితే ఇవేవీ పార్టీ నుంచీ అధికారికంగా వచ్చిన సమాచారాలు కాదు. కేవలం పార్టీ వర్గాల అంచనాలు మాత్రమే. దీంతో ఏ ప్రాతిపదికన జిల్లాకు మొండిచేయి చూపించారన్న ప్రశ్నకు సమాధానాలు దొరకడం లేదు.

ఆశలు రేకెత్తిస్తున్న ఖాళీ పదవులు

రాష్ట్ర మంత్రివర్గంలో గరిష్టంగా 26 మందిని తీసుకునే అవకాశముంది.చంద్రబాబు తలచుకుంటే మరొకరిని మంత్రిగా నియమించేందుకు అవకాశముంది. దీంతో ఇపుడు వెంటనే కాకపోయినా సమీప భవిష్యత్తులో ఆ ఖాళీగా వున్న బెర్తు జిల్లాకు దక్కుతుందన్న ఆశ జిల్లా పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. అలాగే అసెంబ్లీ స్పీకరు, డిప్యూటీ స్పీకరు, చీఫ్ విప్, నాలుగు విప్ పదవులు సైతం ఖాళీగా వున్నాయి. వీటిలో డిప్యూటీ స్పీకరు, చీఫ్ విప్, విప్ పదవులు సైతం క్యాబినెట్ మంత్రి హోదా కలిగినవే. ఇన్ని పదవులు ఖాళీగా వున్నందున జిల్లాకు చెందిన అమర్, కిషోర్‌లలో కనీసం ఒకరికి కీలక పదవి, మిగిలిన ఎమ్మెల్యేలలో ఒకరిద్దరికి ఇతర పదవుల్లో ఏవో ఒకటి లభిస్తాయన్న ఆశాభావం జిల్లా టీడీపీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. ఇంకా పదవులు, వాటిని భర్తీ చేసేందుకు ఇంకా సమయం వున్నందున అంతవరకూ వేచి చూసే ధోరణితో పార్టీ వర్గాలు సరిపెట్టుకుంటున్నాయి.

ఎంసెట్ ఫలితాల్లో ఎంజీఎం విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి, జూన్ 12: ఎంసెట్ పరీక్షా ఫలితాల్లో పట్టణానికి చెందిన ఎంజీఎం విద్యార్థులు ప్రతిభ చూపారు. వారిలో ఎ.వినయ్1,059 ర్యాంకు, డి.మునిచిత్ర 3824 ర్యాంకు, పి.ఊర్మి 8503 ర్యాంకు, ఎస్.భార్గవి 8943ర్యాంకులు సాధించారు. వీరిని, తల్లిదండ్రులను బుధవారం పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంజీఎం విద్యాసంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఎంజీఎం విద్యాసంస్థలు డిజిటల్ విధానంలో బోధించడం, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో చేత సాధన చేయించడంతోనే అత్యుత్తమ మార్కులుసాధించారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీఎస్ రత్నం తదితరులు పాల్గొన్నారు.


ప్రతిభ చూపిన విద్యార్థులతో ఎంజీఎం డైరెక్టర్ గుడ్లూరు మయూర్

కుప్పం రెడ్డెమ్మ సాహితీ పురస్కారాల పంపిణీ


అవార్డు గ్రహీతలతో నిర్వాహకులు

చిత్తూరు కల్చరల్, జూన్ 12: సమాజ.హితానికి పురాణ, ఇతిహాసాలతో పాటు సామాజిక, సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానిక రచనలు చాలా అవసరమని కుప్పం రెడ్డెమ్మ సాహితీ అవార్డు సంస్థ వ్యవస్థాపకురాలు డాక్టరు కె.రామలక్ష్మి అభిప్రాయపడ్డారు. 2023వ సంవత్సరపు నవలలు, కథానికల పోటీల విజేతలకు బుధవారం చిత్తూరులోని రాజామహల్ హోటల్‌లో కుప్పం రెడ్డెమ్మ సాహితి అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు తొలిగి, అందరిలో చైతన్యం కలిగించేలా రచనలు సాగించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షుడు కట్టమంచి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తన తల్లి కుప్పం రెడ్డెమ్మ పేరుతో 31 సంవత్సరాలుగా అవార్డులను పంపిణీ చేస్తూ డాక్టర్ రామలక్ష్మి రచయితలను ప్రోత్సహించడం హర్షణీయమన్నారు. ఇక, కాశిపురం ప్రభాకర్‌రెడ్డి రచించిన మేడం నవలను సి.ఎస్.చంద్రశేఖర్.. కె.ఎ.మునిశేఖర్‌పిళ్ళై రచించిన పుత్రికా శత్రు నవలను ఎం.ఆర్.అరుణకుమారి.. రోహిణి పంజారి రచించిన నల్లసూరీడు కథానికల సంపుటిని డాక్టర్ రోజాప్రియ.. సుగుణారావు రచించిన సుగుణ కథాభిరామం కథానికలను డాక్టర్ వి.హరినాయుడు సమీక్షించారు. రచయిత, రచయిత్రులను నిర్వాహకులు రామలక్ష్మి, రోజాప్రియ, నిరంజన్‌రెడ్డి నగదు పురస్కారం, జ్ఞాపికలతో సత్కరించారు. ప్రత్యేక ప్రోత్సాహకంగా కాకినాడకు చెందిన యువ వైద్యుడు మురళీకృష్ణ, హరికథా కళాకారిణి ఎం.లక్ష్మిని సత్కరించారు. కుప్పం రెడ్డెమ్మ సాహితి పురస్కారగ్రహీతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల బాలక్రిష్ణారెడ్డితో పటు పలువురు సాహితీవేత్తలు, కళాకారులు పాల్గొన్నారు.

టమోటా కిలో రూ. 52

పలమనేరు, జూన్12 : పలమనేరు మార్కెట్‌యార్డులో బుధవారం టమోటాలు కిలో రూ. 52 పలికాయి. మంగళవారం కిలో టమోటాలు రూ. 56 పలుకగా బుధవారం కిలోకు రూ. 4 తగ్గి రూ. 52 పలికాయి. మరో మూడు నెలలపాటు టమోటా ధరలు ఇలాగే కొనసాగవచ్చని భావిస్తున్నారు.

ఘనంగా బంగారమ్మ జాతర





సారె తీసుకెళుతున్న బొజ్జల రిషితారెడ్డి, ఈవో ఎస్వీ నాగేశ్వరరావు తదితరులు

శ్రీకాళహస్తి, జూన్ 12: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా పిచ్చాటూరు రోడ్డులోని బంగారమ్మ ఆలయంలో బుధవారం జాతర వైభవంగా జరిగింది. అమ్మవారికి పాలు, పెరుగు, చందనం, నారికేల జలాలు, కలశ జలాలతో అభిషేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం 4గంటలకు కుంభం వేశారు. 6గంటలకు ఉత్సవమూర్తిని ఊరేగించారు. అనంతరం నిమజ్జనకార్యక్రమం జరిగింది. ఆలయ పూజారులకు ఈవో ఎస్వీ నాగేశ్వరరావు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ముక్కంటి సారెను అందజేశారు. పూజల అనంతరం బంగారమ్మను పట్టువస్త్రాలతో విశేషంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఆలయ ఈవో ఎస్వీ నాగేశ్వరరావు, ఆలయ అధికారులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక రహిత సమాజానికి కృషి



ర్యాలీ చేస్తున్న ప్రగతి సిబ్బంది

శ్రీకాళహస్తి, జూన్ 12: బాలకార్మిక రహిత సమాజానికి కలిసికట్టుగా కృషిచేద్దామని ప్రగతి సంస్థ సభ్యులు అన్నారు. అంతర్జాతీయ బాలల హక్కుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బెంగళూరుకు చెందిన క్రై సంస్థ పిలుపు మేరకు ప్రగతి సంస్థ(తిరుపతి) ఆధ్వర్యంలో ఎల్లంపల్లి ఎస్టీకాలనీలో బాల కార్మిక నిర్మూలన వ్యవస్థపై అవగాహన కల్పించారు. చిన్నారుల చేత బొమ్మలు గీయించారు. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. ప్రగతి మండల కోఆర్డినేటర్ ప్రభాకర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన ఉద్యోగులు



రేణిగుంట, జూన్ 12: ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారాన్ని రేణిగుంట మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులు తిలకించారు. బుధవారం ఎంపీడీఇవో, పంచాయతీ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద పెద్ద టీవీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. ప్రమాణస్వీకారాన్ని ఉద్యోగులు తిలకించారు. ఎంపీడీవో విష్ణు చిరంజీవి, మండలంలోని కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో 20లోపు విద్యార్థులు చేరాలి

కేవీబీపురం, జూన్ 12: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఈ విద్యాసంవత్సరానికి 6వ తరగతి ప్రవేశపరీక్ష ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 20లోపు ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాఠశాలలో చేరాలి. పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి ఈవిషయ తెలిపారు. మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ చేరే విద్యార్థులు కూడా ఈ నెల 20వ తేదీలోపు చేరాలన్నారు. 21న వెయిటింగ్ జాబితా ప్రదర్శిస్తామని వివరించారు.

తిమ్మసముద్రంలో ప్రగతి ట్రస్టు ర్యాలీ



కేవీబీపురం, జూన్ 12: అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తిమ్మసముద్రంలో ప్రగతి ట్రస్టు కోఆర్డినేటర్ వేణుగోపాల్,చంద్రయ్య ఆధ్వర్యంలో గిరిజనకాలనీలో బాలకార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆడపిల్లలు చదువుకోవాలని, బడిబయట పిల్లలు ఉండకూడదని మైనార్టీ తీరకుండా ఏ పనులను చేయకూడదంటూ ర్యాలీ నిర్వహించారు.

ఏర్పేడు: బండారుపల్లి, పాయల్‌సెంటర్ కాలనీలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఏర్పేడు మండల కోఆర్డినేటర్ శిరీష మాట్లాడారు. సంస్థ సిబ్బంది సురేష్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

కేంద్ర, రాష్ట్ర మంత్రులకు సన్మానం



అచ్చెనాయుడిని సన్మానిస్తున్న సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, జూన్ 12: కేంద్ర విమానాయానశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అచ్చెనాయుడుకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సన్మానం చేశారు. బుధవారం సీఎం ప్రమాణ స్వీకారానికి హాజరైన సుధీర్‌రెడ్డి వారిని కలిసి సన్మానించారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి తీర్థప్రసాదాలను అందజేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్యనాయుడు కూడా కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడును సన్మానించిన వారిలో ఉన్నారు.

ఎయిర్‌పోర్టులో భద్రత పరిశీలన

రేణిగుంట, జూన్ 12: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమలకు రానుండటంతో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు బుధవారం ఉదయం భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. స్వాగతం పలికేందుకు వచ్చే అభిమానులను క్షుణ్ణంగా తనిఖీ చేసి గ్యాలరీలోకి అనుమతించనున్నారు .విమానాశ్రయం వద్ద కాన్వాయ్ ట్రైల్ రన్ నిర్వహించారు. అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, విమలకుమారి, శ్రీనివాసరావు, అర్మ్‌డ్ రిజర్వు ఎస్పీ, డీఎస్పీ వెంకటాద్రి, పాల్గొన్నారు.

ముక్కంటి పాలక మండలి రాజీనామా

శ్రీకాళహస్తి, జూన్ 12: శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి బుధవారం రాజీనామా చేసింది. ఆలయ పరిపాలనా భవనంలో ఈవో ఎస్వీ నాగేశ్వరరావుకు వారు రాజీనామా పత్రాలను సమర్పించారు.

ఆర్టీసీ ఉద్యోగి ఇంట్లో బంగారం చోరీ

శ్రీకాళహస్తి, జూన్ 12: ఆర్టీసీ ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ జరిగింది. వన్‌టౌన్ సీఐ నరసింహరావు కథనం మేరకు రెవెన్యూ కాలనీకి చెందిన సుబ్బారావు ఆర్టీసీలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. మంగళవారం కుటుంబసభ్యులతో తిరుమల వెళ్లారు. బుధవారం ఉదయం తలుపులు తెరచి... సమానులు చిందరవందరగా పడి ఉండటాన్ని పనిమనిషి గుర్తించింది. సుబ్బారావు ఇంటికి చేరుకుని శ్రీకాళహస్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. 40 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు కేజీల వెండి సామగ్రి చోరీ జరిగినట్లు ఫిర్యాదు చేశారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారం..టీడీపీ శ్రేణుల సంబరం







గోవిందవరంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు-రేణిగుంటలో టీడీపీ నాయకులు- మోదుగులపాళెం పాఠశాలలో వీక్షిస్తున్న ప్రజలు

ఏర్పేడు, జూన్ 12: చంద్రబాబునాయుడి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని టీడీపీ సీనియర్ నాయకులు చిరంజీవులునాయుడు అన్నారు. ఏర్పేడు మండలం గోవిందవరంలో బుధవారం సీఎం ప్రమాణ స్వీకారం సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి సంబరాలు చేసుకున్నారు. బాణసంచా కాల్చి స్వీట్లు పరస్పరం తినిపించుకున్నారు. టీడీపీ నాయకులు మహేష్‌నాయుడు, సుబ్రహ్మణ్యంనాయుడు, భూపతి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

రేణిగుంట: స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. బాణసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. టీడీపీ పట్టణ న్యాకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: పట్టణంలోని జేకేసీ స్టీల్స్ అధినేత జగన్నాథం నాయుడు దంపతుల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలఓ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తల్లి బృందమ్మ, సతీమణి రిషితారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నక్యాంటీన్ లేకపోయినప్పటికీ నిరుపేదలకు నిత్యం అన్నదానం చేస్తున్న జగన్నాథంనాయుడును అభినందించారు. టీడీపీ నాయకులు విజయకుమార్, మోహన్‌నాయుడు, ఈశ్వర్‌రెడ్డి, మునిరాజానాయుడు, సుభాషిణి, రాంబాబునాయుడు, ప్రజాపతినాయుడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



అన్నదానం చేస్తున్న బొజ్జల బృందమ్మ, రిషితారెడ్డి

ఏర్పేడు: చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార ప్రత్యక్షప్రసారాన్ని గ్రామీణ ప్రజలు ఆసక్తిగా తిలకించారు. మండలంలోని ప్రతి గ్రామంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు బాణసంచా కాల్చి స్వీటు పంచిపెట్టారు. కొంతమంది మహిళలు ఆనందంతో డ్యాన్స్ చేశారు.

నాగలాపురం: సుబ్బానాయుడి కండ్రిగలో టీడీపీ సీనియర్ నేత చెంచయ్య నాయుడి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు చంద్రబాబు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పాలాభిషేకం చేశారు. పవన్ కుమార్, కిరణ్, అశోక్, ఓంకార్, సాయి, రవి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పూటుగా తాగి రెచ్చిపోయిన యువకుడు

● దంపతులకు బెదిరింపు ● బంగారు చైను లాగేసిన వైనం ● కానిస్టేబుల్‌పైనా దాడి

శ్రీకాళహస్తి, జూన్ 12: మద్యం మత్తులో ఓ యువకుడు రెచ్చిపోయాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ముత్తరాశిపాళెంకు చెందిన శివారెడ్డి అనే యువకుడు కారుడ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. మంగళవారం రాత్రి మరో ఇద్దరితో కలిసి పూటుగా మద్యం సేవించాడు. అదే ప్రాంతానికి చెందిన సంపత్‌కుమార్ సుగుణ దంపతులు నిర్వహించే స్క్రాప్ దుకాణం వద్దకు బుధవారం వేకువజామున స్నేహితులతో కలిసి వచ్చాడు. దొంగలించిన సామాన్లు విక్రయిస్తున్నారంటూ అక్కడున్న ఓ వ్యకిపై దాడి చేసి సెల్‌ఫోన్లను గుంజుకున్నాడు. విషయం తెలుసుకున్న దంపతులు చేరుకుని శివారెడ్డిని వారించబోయారు. దంపతులపై కూడా శివారెడ్డి తెగబడ్డాడు. రూ.1.50 లక్షలు ఇవ్వకపోతే అంతు చూస్తానంటూ కత్తితో హడలెత్తించాడు. సంపత్‌కుమార్‌పై దాడి చేసి సెల్‌ఫోన్ లాక్కున్నాడు. సుగుణ మెడలోని చైన్‌ను లాగేశాడు. తరువాత మిత్రులతో కలిసి పరారయ్యాడు. శివారెడ్డి స్నేహితుడు రవికి సుగుణ ఫోన్ చేసి జరిగిన ఘటన చెప్పింది. ఈ విషయం తెలిసి కాసేపటి తరువాత శివారెడ్డి మళ్లీ వచ్చి ఫిర్యాదు చేస్తారా అంటూ వీరంగం చేశాడు. అటుగా వచ్చి వారించిన కానిస్టేబుల్ చెంపను చెళ్లుమనిపించాడు. పైగా పోలీసు అని తెలిసే కొట్టానంటూ దుర్భాషలాడాడు. స్థానికులు శివారెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు సీఐ రారాజు తెలిపారు.

ఇసుక ట్రాక్టరు పోలీసులకు అప్పగింత

శ్రీకాళహస్తి, జూన్ 12: యథేచ్ఛగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ప్రజలే అడ్డుకుని పోలీసులకు అప్పగించారు.. అబ్బాబట్టపల్లికి చెందిన బాలాజీరెడ్డి ట్రాక్టరులో కొంతకాలంగా ఇసుక రవాణా సాగిస్తున్నారంటూ స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి స్వర్ణముఖి నుంచి ఇసుకను తరలిస్తుండగా గ్రామస్థులు అడ్డుకున్నారు. డ్రైవర్‌తో సహా ఇసుక ట్రాక్టర్‌ను శ్రీకాళహస్తి రూరల్ పోలీసులకు అప్పగించారు.

టీపీకోటలో సంబరం

నాగలాపురం, జూన్ 12: చంద్రబాబు ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం టీపీకోటలో టీడీపీ శ్రేణుల సంబరాలు చేసుకున్నాయి. సచివాలయం వద్ద మాజీ సర్పంచ్ షమీవుల్లా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చారు. కేక్ కట్‌చేసి గ్రామస్థులకు పంచిపెట్టారు. మాజీ సర్పంచ్ నజీర్ సాహెబ్, బాబుసాహెబ్, మహ్మద్ అలీ, ఫజుల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ మనోహర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం









సీఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్పీ హర్షవర్ధనరాజు, ఎమ్మెల్యే,బొజ్జల సుధీర్‌రెడ్డి, టీడీపీ నేతనరసింహయాదవ్

రేణిగుంట, జూన్ 12: ముఖ్యమంత్రి చంద్రబాబుకు విమానాశ్రయంలో బుధవారం ఘనస్వాగతం లభించింది. కుటుంబసమేతంగా రాత్రి 7.35గంటలకు రేణిగుంటకు చేరుకున్న ఆయనకు ఎమ్మెల్యేలు, అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గాన తిరుమలకు వెళ్లారు.ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ,తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహయాదవ్, దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కరికాలవలవన్, డీఐజీ షిమోషి, తిరుపతి, చిత్తూరు కలెక్టర్లు ప్రవీణ్‌కుమార్, షన్మోహన్, తిరుపతి ఎస్పీ హర్షవర్ధన రాజు, జేసీ శ్రీనివాసులు, టీటీడీ జేఈవో గౌతమి, తిరుపతి కమిషనర్ అదితిసింగ్, డీఆర్వో కిషోర్, సినీ నిర్మాత ఎన్వీ ప్రసాద్ చంద్రబాబుకు స్వాగతం పలికారు.

పుత్తూరు వార్తలు



గాలి భానుప్రకాష్‌కు అభినందనలు

పుత్తూరు అర్బన్, జూన్ 12: ఎమ్మెల్యేగా ఎన్నికైన గాలి భానుప్రకాష్‌ను టీడీపీ నాయకులు బుధవారం కలిసి అభినందనలు తెలిపారు. విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపీపీ డీఎన్ ఏలుమలై మొదలియార్, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, నింద్ర ఎంపీటీసీ రెడ్డివారి భాస్కర్‌రెడ్డి, బేతు సుబ్రమణ్యం తదితరులు ఆయన్న దుశ్శాలువ, పూలబొకేతో సత్కరించారు.

కేంద్రమంత్రికి శుభాకాంక్షలు



పుత్తూరు అర్బన్, జూన్ 12: కేంద్ర మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నర్సాపురం ఎంపీ శ్రీనివాసవర్మను పుత్తూరు రూరల్ మండలం, రాజులకండ్రిగ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు లక్ష్మీపతిరాజు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం విజయవాడలో కేంద్ర మంత్రిని కలిసిన ఆయన ఎన్‌డీఏ ప్రభుత్వ హయాంలో దేశంతో పాటు రాష్ట్రం కూడా అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. రఘురామకృష్ణమరాజును కూడా కలిసి అభినందనలు అందించారు.

రాష్ట్రానికి ముందుగానే దీపావళి: టీడీపీ



వ్యవసాయ కూలీలతో కలిసి టీడీపీ నాయకులు సంబరాలు

పుత్తూరు అర్బన్, జూన్ 12: నరకాసుర వధ తరువాత దీపావళి జరుపుకున్నట్లు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు తీసుకోవడం, ఎమ్మెల్యేగా గాలి భానుప్రకాష్ గెలవడంతో దీపావళి పండుగ ముందుగానే వచ్చిందని మాజీ ఎంపీపీ, జిల్లా ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య అన్నారు. బుధవారం చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం పురస్కరించుకుని మండల పరిధిలోని తడుకు పంచాయతీ, మజ్జిగగుంట ఎస్టీకాలనీ వ్యవసాయ కూలీలతో సంబరాలు చేసుకున్నారు. కూలీలతో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. చిరంజీవి, ఆటోబాబు, మురళి, శివయ్య, రమేష్, బాలకృష్ణ, కమలమ్మ, నాగరాజు, మురగేష్, నవీన్, కొల్లాపురి, ఆదెయ్య, అమర్‌నాధ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకార వేళ..ఆనందహేల

వడమాలపేట, జూన్ 12: ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం వడమాలపేటలో టీడీపీ నాయకులు టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ నయాకులు వెంకటయ్య, గురునాధం శెట్టి, మోమన్‌నాయుడు, ఆనందనాయుడు, రవినాయుడు, భాస్కర్‌నాయుడు, మురళీ, బాబు, పెరుమాల్ నాయుడు, సుధాకర్‌నాయుడు, శివ, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: పుత్తూరులోని జనసేన నాయకులు రమేష్‌బాబు స్థానిక ప్రజలకు స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు ఉన్నారు.



వడమాలపేటలో జేజేలు పలుకుతున్న టీడీపీ నాయకులు

చంద్రబాబుతో నవశకానికి నాంది

పుత్తూరు అర్బన్, జూన్ 12: సీఎంగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారంతో రాష్ట్రంలో నవశకం మొదలైందని బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు షణ్ముగరెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం అంబేడ్కర్ సర్కిల్‌లో టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్మార్గపు పాలన అంతమైందన్నారు. డీఎస్ గణేష్, కౌన్సిలర్ కేశవాచ్చారి, బీఎస్ హరి, నబీ మస్తాన్, బీఆర్ మురళి, విక్కీ రాయల్, ఖాజాపీర్, చాను, జి.బాబు, తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ సర్కిల్ వద్ద సంబరాల్లో నాయకులు

కోలాహలంగా గంగ జాతర



వడమాలపేట, జూన్ 12: మండలంలోని ఎస్‌బీఆర్ పురంలో బుధవారం గంగజాతర కోలాహలంగా జరిగింది. మంగళవారం అర్ధరాత్రి ప్రారంభమైన అమ్మవారి ఊరేగింపు బుధవారం ఉదయం వరకు కొనసాగింది. ఇంటింటా అమ్మవారికి నారికేల కర్పూర హారుతలిచ్చారు. బుధవారం ఉదయం నడి వీధిలో నిలిచిన గంగమ్మను పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించారు.

భక్తులపై ఉగ్రదాడి దారుణం

పుత్తూరు అర్బన్, జూన్ 12: జమ్ము కాశ్మీర్‌లో వైష్ణవి మాత దేవాలయంకు వెళుతున్న భక్తులపై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు దాడులు చేయడం దారుణమని బీజేపీ నగరి అసెంబ్లీ కన్వీనర్ కేఎన్ హరిబాబు అన్నారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విచక్షణా రహితంగా కాల్పులు జరిపి భక్తులను హతమార్చడాన్ని ఖండిస్తున్నామన్నారు


స్వాగతం - సుస్వాగతం
సార్వత్రిక ఎన్నికలలో కనీవినీ ఎరుగని రీతిలో దేశంలోనే రికార్డు స్థాయిలో
అఖండ విజయం సాధించి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసిన
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి హార్థిక శుభాకాంక్షలు.
నేడు ఆ కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన
శుభసందర్భంగా వారికి ఇవే మా హృదయపూర్వక స్వాగత సుమాంజలులు
ఆరణి శ్రీనివాసులు (JMC)
శాసనసభ్యులు - తిరుపతి


స్వాగతం - సుస్వాగతం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 4వ సారి పదవీ ప్రమాణంచేసి
శ్రీవారి ఆశీస్సులకై తిరుమలకు విచ్చేసిన శుభసందర్భంగా
స్వర్ణాంధ్ర సృష్టికర్త, మన ప్రియతమ నాయకులు,
మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
మరియు వారి కుటుంబ సభ్యులు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి
ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని మనసారా కోరుకుంటూ...
మీకు ఇవే మా హృదయపూర్వక స్వాగత సుమాంజలులు
బిరుదాల ప్రదీప్ కుమార్ రెడ్డి
తుమ్మలగుంట
శ్రీ బిరుదాల క్రిష్ణా రెడ్డి గారు
తెలుగుదేశం జిల్లా రైతు నాయకులు,
తుమ్మలగుంట
బిరుదాల భాస్కర్ రెడ్డి
టి.డి.పి. గ్రామ కమిటీ అధ్యక్షులు
తుమ్మలగుంట
జొర్లపల్లి భరత్ కుమార్ రెడ్డి(బాను)
టి.డి.పి. యువనాయకులు,
తుమ్మలగుంట
బిరుదాల సిద్దారెడ్డి
టి.డి.పి. నాయకులు,
తుమ్మలగుంట
బిరుదాల తులసీరామి రెడ్డి
టి.డి.పి. నాయకులు,
తుమ్మలగుంట
డొక్క కరుణాకర రెడ్డి
టి.డి.పి. నాయకులు,
తుమ్మలగుంట
జి. రాధా రాయల్
టి.డి.పి. నాయకులు,
తుమ్మలగుంట
జి. చెంగలరామానాయుడు
టి.డి.పి. నాయకులు,
తుమ్మలగుంట
బిరుదాల వేణుగోపాల్ రెడ్డి
టి.డి.పి. నాయకులు,
తుమ్మలగుంట
Space Sponsered by :
orientbell
tiles

ఎర్రచందనం స్వాధీనం:ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు

తిరుపతి(మంగళం), జూన్ 12: ప్రకాశం జిల్లా కొమరోలు మండలం చింతపల్లి అటవీ ప్రాంతంలో 107 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ చెప్పారు.ఆయన కథనం మేరకు... కడప సబ్ డివిజన్ ఆర్ఎస్ఐ నరేష్ టీం చింతపల్లి అటవీప్రాంతంలో తనిఖీలు చేస్తుండగా సోమవారం రాత్రి భైరవస్వామి తిప్ప వద్ద ఆటో, మోటారుసైకిల్ కనిపించాయి.పోలీసులను గమనించిన వారు పారిపోగా ఇద్దరిని మాత్రం పట్టుకోగలిగారు.తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌కు చెందిన రాజేంద్రకుమార్(41), ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం గడికోటకు చెందిన వాసం వెంకటసుబ్బయ్య(43)లుగా వారిని గుర్తించారు. వారి నుంచి 107 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీస్‌స్టేషన్కు తీసుకువచ్చి బుధవారం ఎస్ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేశారు.



అసలేం జరిగింది?


- ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచీ మంత్రివర్గంలో ఎవరికీ దక్కని స్థానం
- ముఖ్యనేతలకు సైతం అంతుబట్టని సమీకరణలు
- అందరి దృష్టీ ఖాళీగా వున్న ఒక బెర్త్‌పైనే

తిరుపతి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ళుగా ఎపుడెపుడా అని టీడీపీ శ్రేణులు ఎదురుచూసిన తరుణం రానేవచ్చింది. ఎన్నికల్లో టీడీపీ అద్భుత విజయం సాధించింది. రాష్ట్రంలో ప్రభుత్వమూ ఏర్పడింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణీస్వీకారం చేశారు. ఇవన్నీ శ్రేణులకు శుభ పరిణామాలే. అయితే మంత్రివర్గంలో జిల్లా నుంచీ ఎవరికీ చోటు దక్కకపోవడంతో తీవ్ర నిరుత్సాహానికి లోనయ్యారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచీ పలమనేరు ఎమ్మెల్యే నూతన కాల్వ అమరనాథరెడ్డి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డిలకు తప్పనిసరిగా మంత్రి పదవులు లభిస్తాయని పార్టీ శ్రేణులతో పాటు రాజకీయ వర్గాలు, ప్రజానీకం కూడా అంచనా వేశాయి. ప్రాంతీయ, సామాజిక సమీకరణల రీత్యా ఇద్దరికీ సాధ్యపడకపోతే ఎవరో ఒకరికి తప్పక అవకాశం వస్తుందని బలంగా నమ్మారు. అయితే బుధవారం చంద్రబాబు ముఖ్యమంత్రిగా, 24 మంది మంత్రులుగా వెరసి 25మందితో రాష్ట్ర మంత్రివర్గం కొలువుదీరింది. 13 ఉమ్మడి జిల్లాల్లో ఒక్క చిత్తూరు జిల్లాకు మాత్రమే ప్రాతినిధ్యం కరువైంది. ఈ జిల్లా నుంచీ మాత్రమే మంత్రివర్గంలో ఎవరికీ స్థానం లేకపోవడానికి కారణాలేమిటన్న ప్రశ్న అందరినీ తొలిచేస్తోంది. ఉమ్మడి జిల్లా నుంచీ సీఎంగా చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తుండగా మళ్ళీ మంత్రులు ఎందుకన్న ఉద్దేశం కావచ్చునన్న వాదన వినిపిస్తోంది. అలాగే సామాజికవర్గాల సమతుల్యతలో భాగంగా వీరిద్దరి కంటే సీనియర్లు, ముఖ్యమైన ఎమ్మెల్యేలకు ఇతర జిల్లాల్లో అవకాశం ఇచ్చినందున వీరికి అవకాశం తప్పిపోయిందన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. ఇద్దరూ ఒకే సామాజికవర్గానికి చెందిన వారు కావడంతో ఇద్దరికీ ఇచ్చే పరిస్థితి లేదని, అలాగని ఎవరికి ఇచ్చినా మరొకరు మనస్తాపానికి గురయ్యే పరిస్థితుల్లో ఇద్దరికీ ఇవ్వలేదన్న వాదన కూడా వినిపిస్తోంది. అయితే ఇవేవీ పార్టీ నుంచీ అధికారికంగా వచ్చిన సమాచారాలు కాదు. కేవలం పార్టీ వర్గాల అంచనాలు మాత్రమే. దీంతో ఏ ప్రాతిపదికన జిల్లాకు మొండిచేయి చూపించారన్న ప్రశ్నకు సమాధానాలు దొరకడం లేదు.

ఆశలు రేకెత్తిస్తున్న ఖాళీ పదవులు

రాష్ట్ర మంత్రివర్గంలో గరిష్ఠంగా 26 మందిని తీసుకునే అవకాశముంది.చంద్రబాబు తలచుకుంటే మరొకరిని మంత్రిగా నియమించేందుకు అవకాశముంది. దీంతో ఇపుడు వెంటనే కాకపోయినా సమీప భవిష్యత్తులో ఆ ఖాళీగా వెన్న బెర్త్ జిల్లాకు దక్కుతుందన్న ఆశ జిల్లా పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. అలాగే అసెంబ్లీ స్పీకరు, డిప్యూటీ స్పీకరు, చీఫ్ విప్, నాలుగు విప్ పదవులు సైతం ఖాళీగా వున్నాయి. వీటిలో డిప్యూటీ స్పీకరు, చీఫ్ విప్, విప్ పదవులు సైతం క్యాబినెట్ మంత్రి హోదా కలిగినవే. ఇన్ని పదవులు ఖాళీగా వున్నందున జిల్లాకు చెందిన అమర్, కిషోర్‌లలో కనీసం ఒకరికి కీలక పదవి, మిగిలిన ఎమ్మెల్యేలలో ఒకరిద్దరికి ఇతర పదవుల్లో ఏవో ఒకటి లభిస్తాయన్న ఆశాభావం జిల్లా టీడీపీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. ఇంకా పదవులు, వాటిని భర్తీ చేసేందుకు ఇంకా సమయం వున్నందున అంతవరకూ వేచి చూసే ధోరణితో పార్టీ వర్గాలు సరిపెట్టుకుంటున్నాయి.




సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం

రేణిగుంట, జూన్ 12: ముఖ్యమంత్రి చంద్రబాబుకు విమానాశ్రయంలో బుధవారం ఘనస్వాగతం లభించింది. కుటుంబ సమేతంగా రాత్రి 7.35గంటలకు రేణిగుంటకు చేరుకున్న ఆయనకు ఎమ్మెల్యేలు, అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గాన తిరుమలకు వెళ్లారు.ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్‌రెడ్డి, పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కరికాలవలవన్, డీఐజీ షిమోషి, తిరుపతి, చిత్తూరు కలెక్టర్లు ప్రవీణ్‌కుమార్, షన్మోహన్, తిరుపతి ఎస్పీ హర్షవర్ధన రాజు, జేసీ శ్రీనివాసులు, టీటీడీ జేఈవో గౌతమి, తిరుపతి కమిషనర్ అదితిసింగ్, డీఆర్వో కిషోర్ తదితరులు చంద్రబాబుకు స్వాగతం పలికారు. స్వాగతం పలకడానికి వచ్చిన తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు నరసింహయాదవ్, సినీ నిర్మాత ఎన్వీ ప్రసాద్‌లను తిరుపతి ఎన్నికల్లో జనసేన అభ్యర్థి విజయానికి బాగా కష్టపడ్డారంటూ చంద్రబాబు అభినందించారు.




మహద్వారం వద్ద విశ్వ వల్లభతీర్థ స్వామి , వెనుక రక్షిత్ శెట్టి, రాజ్ బి. శెట్టి

తిరుమలేశుడి సేవలో వదిరాజ మఠాధిపతి

తిరుమల, జూన్12(ఆంధ్రజ్యోతి): ఉడిపిలోని వదిరాజ మఠాధిపతి విశ్వ వల్లభతీర్థ స్వామి బుధవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం నైవేద్య విరామ సమయంలో మహద్వారం వద్దకు చేరుకున్న ఆయనకు టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, అర్చకబృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకుని తర్వాత గర్భాలయంలోని మూలమూర్తిని దర్శించుకున్నారు. కాగా కన్నడ హీరో రక్షిత్ శెట్టి, దర్శకుడు రాజ్ బి.శెట్టి కూడా శ్రీవారిని దర్శించుకున్నారు.



రాష్ట్రాన్ని జగన్ అధోగతి పాల్జేశాడు : మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డి

తిరుమల, జూన్12(ఆంధ్రజ్యోతి):రాష్ట్రాన్ని జగన్ అధోగతిపాల్జేశాడని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి విమర్శించారు. తిరుమల శ్రీవారిని బుధవారం ఉదయం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. శ్రీవేంకటేశ్వరస్వామి విషయంలోనూ జగన్ పెద్ద తప్పే చేశాడన్నారు. భార్యతో స్వామి దర్శనానికి రాకుండా చెవిరెడ్డి సాయంతో తాడేపల్లిలో తాత్కాలిక ఆలయాలను ఏర్పాటు చేసి పూజలు చేయడం పెద్ద పాపమన్నారు. దానికి శిక్షగా భగవంతుడు జగన్‌కు కనీసం ప్రతిపక్షహోదా కూడా ఇవ్వలేదన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మళ్లీ ముందుకు పోతుందని ఆశిస్తున్నానన్నారు.

చంద్రబాబు ప్రమాణస్వీకార వేడుకలు

తిరుపతి రూరల్, జూన్ 12: తిరుపతి రూరల్ మండల తుమ్మలగుంటలో టీడీపీ నేతలు కేక్‌కట్‌చేసి, టపాకాయలు కాల్చి వేడుకలు నిర్వహించారు. టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు బిరుదాల భాస్కర్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్‌రెడ్డి, రైతు నేత బిరుదాల కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో చంద్రబాబు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానీల ఫొటోలను ఏర్పాటు చేసి.. స్వీట్లు పంచారు. నాయకులు చెంగల్రామా నాయుడు, శ్రీనివాసులురాయల్, వరదరాజులురాయల్, అయ్యప్ప, చెంచుశేఖర్, మంజుల, రేవంత్, కె.భాస్కర్‌రెడ్డి, నవీన్‌రాయల్, ముని, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


కృష్ణారెడ్డికి కేక్ తినిపిస్తున్న భాస్కర్‌రెడ్డి, దొడ్ల కరుణాకర్‌రెడ్డి



వెంకట్రాయని చెరువులో మృతదేహం


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

పాకాల, జూన్ 12: మండలంలోని దామలచెరువు పంచాయతీ బందార్లపల్లె సమీపంలోని వెంకట్రాయని చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని బుధవారం గుర్తించారు. సుమారు 25 సంవత్సరాల వయస్సు కలిగిన ఇతడిని రాళ్లతో కొట్టి చంపినట్లుగా వుంది. సమాచారం అందుకున్న పాకాల పోలీసులు సంఘటనా స్థలంలో క్లూస్ టీమ్‌తో పరిశీలించారు.

సర్పంచ్ భర్తకు చెవిరెడ్డి పరామర్శ

మంగళం, జూన్ 12: దాడిలో గాయపడ్డ మంగళం పరిధిలోని రణధీరపురం సర్పంచ్ లీలావతి భర్త, వైసీపీ నాయకుడు లక్ష్మీనారాయణను మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి పరామర్శించారు. కరకంబాడి మార్గంలోని డీమార్ట్ వద్ద బుధవారం కొందరు టీడీపీ కార్యకర్తలు దాడిచేయడంతో లక్ష్మీనారాయణ స్పృహతప్పి పడిపోయారని కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. లక్ష్మీనారాయణను చికిత్స నిమిత్తం రుయాకు తరలించగా చెవిరెడ్డి పరామర్శించారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

రేపు జాబ్ మేళా

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూన్ 12: ఈ నెల 14వ తేదీ ఎస్వీయూలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. వర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో చేపట్టే ఈ మేళాలో అపోలో ఫార్మసీ కంపెనీ పాల్గొంటుంది. ఫార్మాసిస్టులు, ఫార్మసీ ఎయిడ్-రిటైల్ ట్రైనీ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఫార్మసీ సంబంధ కోర్సులు చదువుకున్న వారు అర్హులు. 50 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నెలకు రూ.20 వేల వేతనం అందిస్తారు. 14వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీనివాసా ఆడిటోరియం ఎదురుగా గల ఎంప్లాయిమెంట్ ఆఫీసుకు అభ్యర్థులు హాజరు కావాలని ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీనివాసులు తెలిపారు.

నూతన ప్రభుత్వానికి అభినందన

తిరుపతి(ఆర్టీసీ), జూన్ 12: నూతన ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నట్లు పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజారవాణాశాఖ మరింత అభివృద్ధి చెందేందుకు తమ అసోసియేషన్ తరపున పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు.

యనమలను కలిసిన టీఎన్ఎస్ఎఫ్ నేతలు



తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జూన్ 12: టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడిని టీఎన్ఎస్ఎఫ్ నాయకులు హరికృష్ణ యాదవ్, పత్తిపాటి వివేక్ చౌదరి తదితరులు విజయవాడలో బుధవారం కలిశారు. శాలువా, పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందజేసి సత్కరించారు. బీజేపీ తిరుపతి అసెంబ్లీ కన్వీనర్ నాదముని తదితరులు పాల్గొన్నారు.